క్లుప్తంగా

బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

నిజామాబాద్అర్బన్: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ఆగస్టు 1న రెండో దశ జిల్లా స్థాయి ధర్నాను పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశంలో కమిటీ నాయకులు శంతన్, గంగాధర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లకు మరమ్మతులు చేయించాలి



నిజామాబాద్అర్బన్: జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు మరమ్మతులు చేయించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లిలో ఉన్న నీలం రామచంద్రయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరిసరాలు శుభ్రంగా లేనందున దోమలతో అనారోగ్యం పాలవుతున్నారన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ కార్తిక్, నాయకులు దేవిక, మనోజ్, రాహుల్, మారుపాక రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన క్యూరియస్ అకాడమీకి చెందిన జిల్లా క్రీడాకారులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ రమేశ్ పవర్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం నగరంలోని గంగస్థాన్‌లోని క్యూరియస్ అకాడమీలో జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అజ్మత్‌ఖాన్, వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్మన్ రమేశ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

31న స్పాట్ అడ్మిషన్లు

నిజామాబాద్అర్బన్: నగరంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలలో ఈ నెల 31 స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఈ కళాశాల నగరంలోని ఎల్లమ్మగుట్టలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ, బైపీసీలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పదోతరగతి ఆన్‌లైన్ మెమో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

పాత పెన్షన్ అమలుపై హర్షం

నిజామాబాద్అర్బన్: డీఎస్సీ–2023 టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని కోర్టు తీర్పు ఇవ్వడంపై ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశాపురం రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత కొనేళ్లుగా పోరాటం చేస్తున్న 2003 టీచర్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అలాగే కోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి రామకృష్ణారెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,700	వెండి(కిలో)	1,20,000
22 క్యారెట్స్	92,037		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	35	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	50	90
బీరకాయ	25	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	25	50
జిర్నికాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	90	చామగడ్డ	30	60
కొత్తిమీర	35	60	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	35	60
క్యాప్సికం	50	90			–సుభాష్‌నగర్



నాగేంద్రుని ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



పోచమ్మ ఆలయంలో భక్తులు



తిలక్‌గార్డెన్‌లో పుట్టకు హారతి ఇస్తున్న మహిళలు

నాగుల పంచమి.. ప్రత్యేక పూజలు



జక్రాన్‌పల్లిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ రూరల్/ ధర్పల్లి/ సిరికొండ/ జక్రాన్ పల్లి: నాగుల పంచమి సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని నాగదేవత, పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పుట్టకు ప్రత్యేక పూజలు చేసి, పాలు పోసి నైవేద్యం సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. నగరంలోని నాగేంద్రుని గుడి వద్ద భక్తులు అభిషేకాలు నిర్వహించారు.శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. వీక్లీ మార్కెట్ నాగేంద్రుని గుడి, తిలక్ గార్డెన్, దుబ్బ, ప్రభుత్వ ఐటీఐ, పోచమ్మగల్లి, వినాయక్‌నగర్ పోచమ్మ దేవాలయం, ఎల్లమ్మ గుడి, న్యాల్‌కల్ రోడ్డు, చంద్రనగర్, సాయినగర్, గాయత్రినగర్‌లోని భీమరాయగుడిలో తదితర ఆలయాల్లో పుట్టల వద్ద మహిళల సందడి నెలకొంది. బోయిగల్లి, పోచమ్మగల్లిలో ఉన్న నాగేంద్రుని ఆలయాల్లో భక్తులు పూజలు చేసి పుట్టకు పాలు పోశారు. బోయిగల్లిలో ఉన్న నాగేంద్రస్వామి ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. విశ్వహిందు పరిషత్, వారాహి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఆవు పాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ధర్పల్లి, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాల్లో భక్తులు నాగుపంచమి వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో, పుట్టల వద్ద పూజలు చేశారు.



పోచమ్మ ఆలయంలో పుట్టకు పాలు పోస్తూ..



ధర్పల్లిలో పుట్ట వద్ద..



బోయిగల్లి నాగేంద్రుని ఆలయం వద్ద..



బోర్గాం(పి)లో పూజలు చేస్తున్న భక్తులు



కూతురితో పాలు పోయిస్తూ..

ఉచిత ఆవు పాలు పంపిణీ





భక్తులకు పాలు పంపిణీ చేస్తున్న కోటమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గోకుల్ గోసేవా సమితి సభ్యులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని పలు కాలనీల్లో నాగుల పంచమి పండుగ సందర్భంగా భక్తులకు ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు. కోటగల్లిలోని కోట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులకు ఉచితంగా ఆవుపాల పంపిణీ కార్యక్ర మం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అ ధ్యక్షుడు అంతిరెడ్డిలతా దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధర్మంపురి, సబ్బని ప్రసాద్, చింతకాలయ రాజు, నర్సింగ్ రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గాయత్రినగర్ చౌరస్తాలో రాధాకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల దేవేందర్, స భ్యులు శ్రీధర్, కాలనీవాసులకు ఆవుపాలు పంపిణీ చేశారు. గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో పెద్దరాంమందిరం గోశాలలో 94 సెంటర్లలో వివిధ గ్రామాల్లో చుట్టు పక్కల ఆవుపాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అధ్యక్షుడు తోడుపునూరి రామ్మోహన్, బాలశేఖర్, కొటికశంకర్, మాదాని శ్రీధర్, సతీశ్, రాజశేఖర్, దయాకర్, నల్లనగేశ్, సంతోష్, రాము, బాలకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.



గాయత్రినగర్‌లో రాధాకృష్ణ సేవా సమితి సభ్యులు



బోయిగల్లి నాగేంద్రుని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సిరికొండలో..



పాలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

కార్మికులకు రూ.19వేల జీతం అందించాలి



కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న దండి వెంకట్, నాయకులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్‌లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రూ. 19,500 వేతనం ఇవ్వాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో బల్దియా అధికారులతో, బీఎల్‌టీయూ నాయకులు జాయింట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 60 ప్రకారం ఖమ్మం కార్పొరేషన్ తరహాలో ఇందూరులో కూడా కార్మికులకు నెలసరి వేతనం రూ.19,500 అమలు చేయాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం జీతాలివ్వకుండా వారితో శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కనీస వేతనం అమలు చేయకుంటే వచ్చే నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ నాయకులు మేకల రాజేందర్, అనిల్ కుమార్, కె.రాహుల్, మురళి, గోపాల్, రతన్, వెంకటస్వామి, కిరణ్, బాబు, అమీర్, నారాయణ, అక్మల్ పాల్గొన్నారు.

చలాన్లు తప్పించుకునేందుకు.. ఫేక్ నంబర్ ప్లేట్

ఖలీల్‌వాడి: ట్రాఫిక్ పోలీసుల నుంచి చలాన్లు తప్పించుకునేందుకు ఓ వ్యక్తి ఫేక్ నంబర్ ప్లేట్‌తో ప్రయాణిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటన నగరంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద వన్ టౌన్ పోలీసులు మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో గౌతంనగర్‌కు చెందిన కుమ్మం మహేశ్ అనే వ్యక్తి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఫేక్ నంబర్ ప్లేట్‌తో ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత మూడు నెలలుగా ఇలాగే ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకునేందుకే ఇలా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బైక్‌ను సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఎవరైనా ఫేక్ నంబర్ ప్లేట్లతో ప్రయాణం సాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టీఎమ్మార్పీఎస్ బోధన్ ఇన్‌చార్జిగా మోహన్



నిజామాబాద్అర్బన్: తెలంగాణ మాదిగ రిజర్వేషన్ బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రాల మోహన్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మల్లాని శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మోహన్‌కు కండువా వేసి అభినందనలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



హాస్టల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాములు నాయక్

నిజామాబాద్ రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, భోజనం అందించాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. మంగళవారం మోపాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతి గృహ గదులను, వంటశాల, భోజనాన్ని, హాస్టల్ రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. వంటశాల, బాత్‌రూమ్‌ల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీడీవో వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో సడలింపు ఇవ్వాలి

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్



ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడుతున్న వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాదర్

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో లబ్ధిదారులకు నియమావళిలో సడలింపు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ కోరారు. మంగళవారం నగరంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సముదాయంలో మంత్రి సీతక్కను గడుగు గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో చాలా పోస్టుల్లో ఇన్‌చార్జులతోనే నెట్టుకొస్తున్నారని, ఖాళీలను త్వరలోనే భర్తీచేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల విషయంలో అధికారుల నియమాలు కఠినతరంగా ఉన్నాయని, దీంతో లబ్ధిదారులు ఇళ్లు మంజూరైనా వాటిని కట్టుకునే పరిస్థితిలో లేరని, నిబంధనలు సడలిస్తే కొంతమేర లబ్ధిదారులకు లబ్ధిచేకూరుతుందని అన్నారు.

ఇన్‌చార్జి మంత్రిని కలిసిన నాయకులు

నిజామాబాద్‌నాగారం: జిల్లా పర్యనకు వచ్చిన ఇన్‌చార్జి మంత్రి సీతక్కను జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చొక్కం దేవిదాస్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో మాలలకు కల్యాణ మండపం కోసం స్థలం కేటాయించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి దరఖాస్తును పరిశీలించాల్సిందిగా కలెక్టర్‌ను ఆదేశాలు జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నాంది వినయ్ కుమార్, నాయకులు ఎ.రాజన్న, దండు రాజేంద్ర ప్రసాద్, ఆసది గంగాధర్, సూర పోశెట్టి, పి.చంద్రకాంత్, బొడ్డు లక్ష్మణ్, తలారి సాయన్న, మక్కం గంగాధర్, నాగరావు, దయానంద్ సాన్ కాంబ్లే, దొడ్డి మోహన్, భూషణ్, రామచందర్, శంకర్, గంగాధర్, ఈ.శంకరయ్య, ఐతే నర్సయ్య, జె.రమేశ్, బాలస్వామి, ఆనంద్, దేవరాజు, లింబాద్రి, రాజు మోపాల్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

నిజామాబాద్అర్బన్: ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రానికి మంగళవారం వచ్చిన మంత్రిని టీఎన్జీవోస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అమలుతో కూడిన ఇతరత్రా అంశాలపై పరిష్కారం చూపుతామన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.



ఇన్‌చార్జి మంత్రిని సన్మానించి పూల మొక్కను అందజేస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



భూపతిరెడ్డితో గుండారం కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ రూరల్: అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కంఠేశ్వర్ బైపాస్‌లో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యల గూర్చి ఎమ్మెల్యేకు విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గుండారం సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

సామాజిక బాధ్యత కలిగి ఉండాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఈవో, ట్రస్మా నాయకులు, ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

నిజామాబాద్ నాగారం: ప్రతి విద్యార్థి చిన్న నాటి నుంచే సామాజిక బాధ్యత కలిగి ఉండాలని డీఈవో అశోక్ అన్నారు. మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి డీఈవో హాజరై మాట్లాడారు. ఇందూరు యువత సంస్థ సభ్యులు విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత కలిగేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకోవాలని కార్యక్రమానికి హాజరైన ట్రస్మా కార్యవర్గ నాయకుడు జయసింహ గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానందం అన్నారు. అనంతరం ఇందూరు యువత సభ్యులు రూపొందించిన పోస్టర్లను డీఈవో, ట్రస్మా నాయకులు, సభ్యులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సభ్యులు మద్ది గంగాధర్, ఐలేని సంతోష్, ట్రస్మా కార్యవర్గం నాయకులు నర్సింగరావు, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ సొమ్మును వృథా చేస్తున్నారు’

నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ సొమ్మును ప్రజా ప్రతినిధులు ఇష్టానుసారంగా వృథా చేస్తున్నారని భ్రష్టచార్ నిర్మూలన సమితి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ఆర్ దివేది అన్నారు. జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో ‘అవినీతి నిరోధకం’ అనే అంశంపై సోమవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భ్రష్టచార్ నిర్మూలన సమితి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ ఆర్ దివేది హాజరయ్యారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రవీందర్, జిల్లా అధ్యక్షుడు తురఫ్ ఖాన్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నియామత్, మహమ్మద్ నజీర్, ఎంఏ రషీద్, మహమ్మద్ రఫీ, షేక్ మసూద్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.